# ఆశ్రమవాసం

## యం.ఓ. యస్దాన్

"ఏవండీ! ఈ వయసులో మీరు యింత దూరం నడిచొచ్చి యింత ఉదయాన్నే క్రమం తప్పకుండా పాల ప్యాకెట్టు తీసుకుని వెళుతుంటారు. మీకేం కష్టం అనిపించదా?"

పాలడైరి అతని మాటలకు చిన్నగా నవ్వి- "ఇందులో కష్టమేముంది బాబూ? మా ఇంటి వద్దకు పాలమ్మే వాళ్ళు వస్తారు కానీ దూర ప్రాంతం నుంచి వచ్చే పాలు విరిగిపోకుండా వుండేందుకు అందులో హైడ్రోజన్ పెరాక్సైడ్ కలుపుతారు. అది ఆరోగ్యానికి మంచిది కాదు. అందుకని డైరి పాలు తెమ్మంది నా కోడలు.

అబ్బాయి బిజినెస్ పనులు ముగించుకుని ఏ అర్ధరాత్రో ఇంటికి వస్తాడు. ఉదయాన్నే లేవలేడు. ఇక ఇంట్లో వున్న మిగతా వారు నా భార్య, కోడలూ, పిల్లలూ. వాళ్ళు ఎలాగో యింతదూరం రాలేరు. అందుకని నేను వస్తుంటాను.

ఉదయాన్నే మార్నింగ్ వాక్ చేసినట్టూ వుంటుంది, ప్రశాంతమైన ప్రకృతిని తిలకించినట్టూ వుంటుంది. ఇందులో శ్రమ కానీ కష్టం కానీ ఏముంది చెప్పు?"





అంటూ ప్రశ్నించాను.

"ఏమో సార్! నేడందరూ వయసు మళ్ళిన వారిని వాడేసిన విత్తరాకుల్లా చూస్తూ వారి చేత గొడ్డు చాకిరి చేయిస్తూ, ప్రశాంతంగా గడపాల్సిన ఈ వయసులో వారిని అష్టకష్టాలు పెడుతున్నారు. అందుకని మా యువజన సంఘం ముసలి వారి కోసం వెంకయ్యస్వామి పేరు మీద వృద్ధాశ్రమం కట్టించాము. రేపే దాని ప్రారంభోత్సవం. మీరు తప్పకుండా రావాలి" అంటూ అడ్రసు చెప్పాడు డైరి అతను.

"అలాగే వస్తాను బాబు" అంటూ కదలబోయాను.

"సార్" అంటూ అతను మళ్ళీ పిలిచాడు.

"సార్ నేనిలా అంటున్నానని మీరు వేరే విధంగా అనుకోకండి. మీ ఫ్రెండ్స్ కానీ, తెలిసిన వారు కానీ ఎవరైనా సరే వృద్ధులు నీడ కోసం అవస్థ



**ఊర్మిళ తెలివితేటలు**

మస్త్ గర్ల్ ఊర్మిళా మాటోండ్కర్ ప్రియుడు ఫర్దీన్ ఖాన్‌తో రహస్య ప్రేమకలా పాలు సాగించవలసిన అవసరం లేకుండా అతని పర్మినెంట్ ప్రియురాలు రూహీన్ జేయిస్ వాల్‌తో స్నేహం పెంచుకుంది. దీనితో ఫర్దీన్, ఊర్మిళలు బహిరంగంగానే ప్రేమ కలాపాలు సాగించడానికి మార్గం సులభమైంది.

పడుతుంటే వారిని తప్పకుండా మా ఆశ్రమంలో చేర్పించండి."

నేనతనివైపు ప్రశంసా పూర్వకంగా చూసి "అలాగే బాబూ! వయసులో చిన్నవాడివైనా పెద్ద మనసుతో చాలా మంచి పనికి పూనుకున్నావు" అంటూ అతన్ని అభినందించి ఇంటి దారి పట్టాను.

రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో హెడ్ గుమస్తా స్థాయి వరకు ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాను నేను. నా భార్య శుభలక్ష్మి. మా ఇద్దరిదీ కలతలు ఎరుగని అన్యోన్య దాంపత్యము.

ఒక అమ్మాయి, ఒక అబ్బాయి మా సంతానం. అమ్మాయిని డిగ్రీ వరకు చదివించి, మంచి సంబంధం చూసి పెళ్ళి చేశాము. అబ్బాయిని కూడా చదివిస్తే అతను తనకు ఉద్యోగం వద్దు. బిజినెస్ చేసుకుంటాను అన్నాడు.

ఎలాగో తంటాలు పడి అతనికి కావాల్సిన పెట్టుబడిని సమకూర్చాను. అతనికి పెళ్ళి చేశాక, వ్యాపారాన్ని అభివృద్ధి చేయాలన్న నెపంతో మామగారి వూరికి మకాం మార్చాడు.

అందుకు నేను కానీ, నా భార్య కానీ ఏమాత్రం అడ్డు చెప్పలేదు. సాహిత్యాభిరుచి వున్న నాకు ఒంటరితనమంటే ఎంతో ఇష్టం. నా ఇష్టాన్ని నా భార్య ఎప్పుడూ కాదనేది కాదు.

మా ఇద్దరి అభిరుచికి తగ్గట్లు ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకున్నాము. కాలు భాగంలో ఇల్లు కట్టి ముక్కాలు భాగంలో స్థలాన్ని వివిధ రకాల మొక్కలతోనూ చెట్లతోనూ నింపాము.

నందనవనంలాగుండే ఆ తోటంటే మాకెంతో ఇష్టం. ప్రతి రోజు వాటికి నీరు పోస్తూ వాటి ఆలనా పాలనా చూస్తూ ప్రశాంతంగా కాలక్షేపం చేసేవాళ్ళం.

అప్పుడప్పుడూ శుభలక్ష్మితో అనేవాడ్ని "లక్ష్మీ! మన జీవితాల్లో యింతకంటే ఆనందకరమైన దినాలు లేవు. ఈ చివరి రోజుల్లో యింత ప్రశాంతంగా, హాయిగా ఇష్టానుసారంగా జీవించే అదృష్టం ఎంత మందికి వుంటుంది?"

అయితే ఆ అదృష్టం మాకు ఎక్కువ రోజులు నిలబడలేదు. ఒకరోజు హఠాత్తుగా కొడుకు, కోడలూ వచ్చి మా కాళ్ళ మీద పడిపోయారు.

కారణం ఏమిటంటే అబ్బాయి చేస్తున్న వ్యాపారంలో విపరీతంగా నష్టపోయాడంట. చుట్టూ అప్పులై దిక్కు తోచక మా వద్దకు వచ్చారంట. ఇక మీరు కాదంటే ఆత్మహత్యే మాకు శరణ్యం అంటూ విలపించారు.

"అంత మాట అనకు బాబూ! మీ కోసం కావాలంటే మా ప్రాణాలైనా ఇస్తాము. ఏం కావాలో చెప్పు?" అడిగాను.

"ఈ ఇల్లు అమ్మి డబ్బిచ్చారంటే వున్న అప్పులు తీర్చి మిగిలింది పెట్టుబడిగా పెట్టి ఈ సారి జాగ్రత్తగా వ్యాపారం చేసుకుంటాను. ఈ వయసులో మీరు దూరంగా వుండాల్సిన అవసరమేముంది? అక్కడ మిమ్మల్ని కళ్ళల్లో పెట్టి చూసుకుంటాము" అంటూ నమ్మబలికాడు.

నా ప్రాణమైనా ఇస్తానన్నాను కానీ దానికంటే ఎక్కువైన ఈ ఇంటిని అమ్మాలంటే నా మనస్సంగీకరించలేదు.

శుభలక్ష్మి మాత్రం కొడుకుకే వంత పాడింది. పుత్రవాత్సల్యం ఆమెను నాతో విభేదించేలా చేసింది. ఇక ఆమె రోదన చూడలేక వేదనతో ఇంటిని అమ్మాను.

ప్రాణప్రదంగా చూసుకున్న ఆ మొక్కలతో బంధం తెంచుకోవాలంటే నా మనస్సు ముక్కలవసాగింది. దేవుడా...ఈ ఇంటిని వదలక ముందే నా ప్రాణాలు తీసుకో స్వామీ అంటూ ప్రార్థించేవాడ్ని. ఆ దేవుడు నా మొర ఆలకించలేదు.

అలా ఇల్లు అమ్మడం తామిద్దరూ కొడుకు ఇంటికి రావడం, వాడు చెప్పినట్లే అప్పులు తీర్చి మళ్ళీ వ్యాపారంలో నిలదొక్కుకోవడం వెనువెంటనే జరిగిపోయాయి.

కొత్తలో చూపించిన ప్రేమామురాగాలు కొడుకు, కోడలూ ఇప్పుడు చూపించడం లేదు. కళ్ళల్లో పెట్టి చూసుకుంటామన్న వాళ్ళు కనీసం మమ్మల్ని మనుషుల్లా కూడా గుర్తించడం లేదు.


కొడుకెప్పుడూ బిజినెస్ వ్యవహారాల్లో బిజీగా వుంటాడు. డబ్బుతో పాటు హోదా పెరగడంతో ఇప్పుడు కోడలూ క్లబ్బులూ, మహిళా మండలి సమావేశాలు అంటూ క్షణం తీరిక లేనట్లు ప్రవర్తిస్తోంది.

ఇక ఇంటి పని శుభలక్ష్మి, బయటపనులు నేనూ చేయక తప్పడం లేదు. నవ్వొచ్చింది నాకు. మనిషి బాల్యమంతా తల్లిదండ్రుల ఇష్టాలతో నడిస్తే యవ్వనమంతా పరిస్థితులకు తలొగ్గి వాటి ప్రకారం నడవాల్సి వస్తోంది. ఇక వృద్ధాప్యమన్నా తన అభిరుచికి తగ్గట్టు జీవిద్దామంటే ఇలాంటి పిల్లల వల్లా అది కుదరదు. భారంగా నిట్టూర్చాను.

ఇల్లు చేరి లక్ష్మికి పాల ప్యాకెట్టు అందించాను.

"ఏమండీ ఈ రోజు యింత ఆలస్యం చేశారు. అవతల కోడలు లేచి ఇంకా కాఫీ ఇవ్వలేదని అరుస్తోంది."

నేను మౌనంగా ఇంట్లోకెళ్ళాను.



**సుస్మితా భరోసా**

సుస్మితా సేన్ ప్రియుడు సంజయ్ నారంగ్ సెలీనా జైట్లీ ప్రేమలో పడ్డాడనే వార్త బాలీవుడ్‌లో గుప్పుమంటోంది. ఈ విషయమై సుస్మితను అడిగితే 'దాని గురించి నేను సినిమా పుస్తకాల్లో చదివాను. సంజయ్ నన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు. అతను నన్ను మోసం చెయ్యడు' అంటోంది. 'నా మంచి సంజయ్ దూరంగా జరగడం అంటూ జరగదు అని బల్ల గుద్ది మరీ చెబుతోంది.

లోపల సోఫాలో కూర్చొని పేపరు చదువుతున్న కోడలు - "మామయ్యా! అర్జంటుగా వెళ్ళి కూరగాయలు తీసుకుని రండి" అంటూ డబ్బులిచ్చింది.

అప్పుడే అంత దూరం నడిచి వచ్చినందువల్లేమో నీరసంగా వుంది. కుర్చీలో కూర్చుంటూ "కాస్త కాఫీ త్రాగి వెళ్తానులేమ్మా" అన్నాను.

"కాఫీ వచ్చి అయినా త్రాగొచ్చు కదా! ముందెళ్ళి చెప్పిన పని చేయండి. ఆలస్యమైతే తాజావి అయిపోయి పుచ్చువి మాత్రమే మిగులుతాయి" అనింది, కాదు కసిరింది.

ఇక తప్పదు. శక్తినంతా కూడగట్టుకుని లేచి బయలుదేరాను.

ఇక్కడ నుంచి మార్కెట్టు చాలా దూరం. రోజూ అంత దూరం నడిచెళ్ళి రావాలంటే చాలా కష్టంగా వుంది. రెండు మూడు రోజులకు సరిపడా కాయగూరలు తెస్తాను ఫ్రిజ్‌లో పెట్టుకోమ్మా అంటే వినదు.

ఫ్రిజ్‌లో పెడితే అందులోని పోషక విలువలు నశిస్తాయి. అందుకని ఏ రోజుకారోజు తెమ్మంటుంది.

అవి తెచ్చిచ్చి ఒక మూలలో చతికిలబడి "కాస్త కాఫీ తెస్తావా?" అంటూ లక్ష్మిని కేకవేశాను.

రెండు కప్పుల్లో కాఫీ పట్టుకుని వచ్చి నాకొకటిచ్చి తాను ఒకటి తీసుకుని నా ఎదురుగా కూర్చుంది. పిచ్చి లక్ష్మి ఎప్పుడూ ఇంతే. నేను పుచ్చుకునే వరకు తనూ తీసుకోదు.

ఇంతలో అబ్బాయి స్నానం చేసొచ్చి తల తుడుచుకుంటూ- "అమ్మా! నా బట్టలింకా ఐరన్ చేయలేదా?" అడిగాడు.

"లేదు బాబూ! కాఫీ త్రాగి చేస్తాను" లక్ష్మి అంది.

"ఇంట్లో వుండే దానివి ఇప్పుడు కాకపోతే మళ్ళీ అయినా త్రాగొచ్చు కదమ్మా! ముందు ఐరన్ చేసివ్వు. నేను అర్జంటుగా వెళ్ళాలి."

శుభలక్ష్మి నావైపు బేలగా చూస్తూ కాఫీ కప్పు అలాగే క్రింద పెట్టేసి ఐరన్ చేసేందుకు వెళ్ళిపోయింది.

ఇక నాకు కూడా కాఫీ ముట్టాలనిపించలేదు. అలాగే క్రింద పెట్టేశాను. యింతలో కోడలొచ్చి "మామయ్యా! పిల్లలను జాగ్రత్తగా స్కూల్లో వదిలేసి రండి"అనడంతో నేను పిల్లలను పిల్చుకుని బయలుదేరాను.

పిల్లల్ను స్కూల్లో వదిలేసి ఇంటికి బయలుదేరాను. అసలే ఏప్రిల్ నెల కావడంతో సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు.

ఉదయం నుంచి పచ్చి మంచినీళ్ళు అయినా ముట్టనందువల్లో లేదా నిరాశాజనితమైన నా పరిస్థితి వల్లో తెలీదు. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. అడుగులు ఎలా పడుతున్నాయో అర్థం కావడం లేదు. ఇక శరీరం నా ఆధీనంలో లేదని అర్థమైపోయింది. నా ముందున్న రోడ్డు, చెట్టూ గిర్రున తిరిగిపోతున్నాయి. నాకు అంత వరకే గుర్తుంది.

* * *

కళ్ళు తెరిచి చూసేసరికి నేను ఎవరింట్లోనే వున్నాను. ఆశ్చర్యంగా మంచం మీద నుంచి లేచి చుట్టూ చూశాను. నా ఎదురుగా పాల డైరీ అబ్బాయి. నా ఆశ్చర్యాన్ని అర్థం చేసుకుని నా దగ్గరకు వచ్చి అన్నాడతను - "ఉదయం మీరు స్కూల్ దగ్గర స్పృహ తప్పి పడిపోయారు సార్. మా పిల్లలూ అదే స్కూల్లో చదువుతున్నారు. వాళ్ళను విడిచే దానికి వచ్చిన నేను మీరు పడిపోవడం చూసి మా ఇంటికి తీసుకొచ్చాను."



**వైరాగ్యంలో తబు**

మిలింద్ సోమన్, సాజిద్ నాడియాద్ వాలా, నాగార్జున లాంటి వ్యక్తుల ప్రేమలోపడి కొట్టుకున్న తబూ ఇప్పుడు 'నా జీవితంలో ఎవరూ నన్ను తృప్తి పరచలేదు' అంటోంది. ఏ ప్రేమికుడిలో తబుకు నచ్చిన అంశాలు కనిపించలేదట. ప్రేమలో కంటే నటించడంలోనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాను అని చెబుతోంది తబూ. ఇంత నిరాశ చెందడానికి కారణం ఏమిటో! మిలింద్ సోమన్ దిపానీ శర్మని పెళ్లి చేసుకోవాలనుకోవడంతో తబూ వైరాగ్యంలో పడిందని బాలీవుడ్ వర్గాల భోగట్టా.


అతనికి కృతజ్ఞతలు చెప్పి నేను బయలుదేరాను.

* * *

నన్ను చూసిన వెంటనే శివంగిలా లేచింది కోడలు. "ఏ రాచ కార్యాలు నిర్వహించి వస్తున్నారు? మీ వల్ల నా పిల్లలు మధ్యాహ్నం పస్తులుండాల్సొచ్చింది.అంతగా షికార్లు తిరగాలనిపిస్తే నాకు చెప్పి అఘోరించవచ్చు కదా! పిల్లలను వదిలేందుకు వెళ్లిన మీరు యింత వరకూ రాకపోతే నా పిల్లలు ఏమయ్యారని నేనుకోవాలి?

వయసు పెరిగితే సరిపోదండి. దాంతో పాటు బాధ్యతలు తెలియాలి. బుద్ధి పెరగాలి. ఈ సారికి క్షమించి వదిలేస్తున్నాను. మరోసారి ఇలా జరిగిందంటే నా ఇంటి నుంచి వెళ్ళగొడతాను జాగ్రత్త" అంటూ వార్నింగ్ ఇచ్చింది.

"నీకంత శ్రమ వద్దులేమ్మా! ఉదయమనగా వెళ్లిన మామయ్య యింత వరకు ఇంటికి రాకపోతే ఆందోళన పడతావనుకున్నాను. కానీ ఇలా






**సినిమాలో “హీరో” ఎందుకు?**

*“హీరోయిన్”తో “డ్యూయెట్లు పాడటానికి!*

* * *

**నాయకులకు “దండలు” ఎందుకు?**

*పువ్వుకో లక్ష చొప్పున గడించారని తెలియటానికి !*

* * *

**అద్దానికి నోరుంటే....?**

*“చీకటి భాగోతం” రచ్చకెక్కుతుంది!*

* * *

**“దేవుణ్ణి” ఊరేగించడం దేనికి?**

*“దండు”కోడానికి!*

* * *

**“పెళ్ళి” ఎందుకు?**

*పగలు “రెండు”గా, రాత్రి “ఒకటి”గా వెలగబెట్టడానికి!*

* * *

**“శోభనం” దేనికి?**

*“మంగళసూత్రం” “జంధ్యం” లో చిక్కుకొని “చిక్కులు” పడటానికి!*

* * *

**సినిమా హీరో ఏ సీన్స్‌లో “డూప్”ని పెడతామంటే ఒప్పుకోడు?**

*“లవ్ సీన్స్”లో*

* * *

**ఆంధ్రరాష్ట్రంలో ప్రజలకి ఆకాశంలో “చుక్కలు” ఎప్పుడు కనబడ్తాయి?**

*“కరెంటు బిల్లు” చేతికందగానే!*

* * *

**“కాయలు’ చెట్టుపైనే కాస్తాయెందుకు?**

*క్రింద కాస్తే, తెంపుకు పోతారని!*

* * *

**“వాస్తు శాస్త్రం” దేనికి?**

*కట్టింది పడగొట్టడానికి!*

❃

రెండోసారి చేస్తే నన్ను ఇంట్లో నుంచి వెళ్ళగొడతావని నేను ఊహించలేదు తల్లీ!

నీ పిల్లలు మధ్యాహ్నం పస్తులుండాల్సొచ్చిందని బాధ పడుతున్నావు కానీ, మీరెక్కడకు వెళ్ళారు? ఏం తిన్నారు? అని ఒక్కమాటైనా అడిగావామ్మా? ఆ తప్పు నీది కాదులే, నీ మాతృహృదయానిది. అది పిల్లల గురించి తప్ప పెద్దల గురించి ఆలోచించనివ్వదు” అంటూ లోనికెళ్ళి “లక్ష్మీ! బట్టలు సర్దుకో” అన్నాను.

నావైపు ఆత్రుతతో చూస్తూ “ఎక్కడికెళ్ళారండి? ఏమిటి అలా నీరసపడిపోయి వున్నారు?” ఆందోళనగా అడిగింది.

“ముందు బట్టలు సర్దుకో. ఆ మహాతల్లి మనల్ని వెళ్ళగొట్టక ముందే మనం వెళ్ళిపోదాం. లేదంటే మెడపట్టి బయటకు గెంటించినా గెంటించెయ్యగలదు.”

ఇద్దరి సూట్‌కేసులు అందుకుని మేము బయటకు వచ్చేస్తుంటే కోడలు అంటోంది- “పౌరుషానికి మాత్రం తక్కువ లేదు. వెళ్ళండి. బయటకు వెళ్ళి మీరు ఎలా బ్రతుకుతారో అదీ చూస్తాను. బిక్షం ఎత్తుకునే పనైతే మా వీధికి మాత్రం రాకండి.”

ఆమె మాటలకు లక్ష్మీ కళ్ళలో నీళ్ళు కట్టలు తెంచుకున్నాయి. నేనామె భుజంపై ప్రేమగా చేయి వేసి అన్నాను-“మన జీవితంలో ఇవే నీకు చివరి కన్నీళ్ళు అవుతాయి లక్ష్మీ.”

మేమిద్దరం ఆ పొలదైరి అబ్బాయి ఇంటికి చేరాము. మరుసటి రోజు మా చేతుల మీదుగానే శ్రీ వెంకయ్యస్వామి వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం జరిగింది.

ఎంతయినా కన్న ప్రేమ కదా! అబ్బాయి మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చాడు. తనతో ఇంటికి రమ్మని, తన భార్య మాటలు పట్టించుకోవద్దని అన్నాడు.

వాడి మాటలను బట్టి నాకు తెలిసిందేమిటంటే వాడికి మామీద ప్రేమ కన్నా పది మందీ ఏమంటారోనన్న భయమే యింత దూరం రప్పించింది.

నేను మొక్కలకు నీళ్ళు పోస్తూ- “బాబూ! ప్రతి మనిషి తన పిల్లలను ఎంతో ప్రేమగా పెంచుతారు. అందుకు ప్రతిఫలం మాత్రం ఏ తల్లిదండ్రులూ ఆశించరు. నేను అంతే! నీ నుంచి ఏమీ ఆశించను. దయచేసి మమ్మల్ని ఇక్కడే ప్రశాంత జీవనం గడపనివ్వు” అన్నాను.

ఇక ఎంత చెప్పినా మేము వినమని వాడికి అర్థమైపోయింది. మౌనంగా వెళ్ళిపోయాడు.

భజనలు, వెంకయ్యస్వామి ఆరాధన, మొక్కలతో కాలక్షేపం. ఇప్పుడు జీవిత నౌక చివరి మజిలి ప్రయాణం ఎంతో సాఫీగా ప్రశాంతంగా హాయిగా సాగిపోతోంది.

ఆశ్రమ వాసంలో ఏమాత్రం శ్రమ లేదు. శ్రమంటే నా వుద్దేశం మానసిక శ్రమ. అది లేనప్పుడే కదా, మనసు బాగుంటుంది. మనసు బాగుంటేనే కదా జీవితము హాయిగా వుండేది?

❃